# అగమ్యా గమ్యాలు

అమర్‌ల మోహన్

నేను రూంకెళ్ళేసరికి వాతావరణం చాలా వేడిగా ఉంది. రాం మోహన్ చేతిలో ఉన్న బీరు బాటిల్ను పైకెత్తి అంతకు ముందే గ్లాసులో పోసివున్న బ్రాందీలో కలుపుతున్నాడు మరో పక్క "వాసు" పటన్ చిప్స్ ప్లేటలో పర్దుతూ వుంటే. మరో ప్రక్క లక్ష్మీనారాయణ ఖాళీ గ్లాసుల్ని నీటితో నింపుతున్నాడు నీళ చప్పుడు, సర్దుతున్న ప్లేటచప్పుడు.... వీటితోపాటు "స్టీరియో" లో నుంచి నటనరానికి హుషారు తెప్పించుతున్న "వెస్టర్న్" మ్యూజిక్.

నీళ్ళ జగ్గు క్రింద పెట్టిన లక్ష్మీనారాయణ నన్ను చూసి, "ఒరే మోహన్! ఇదిగో మనవాడు సమయానికి వచ్చాడు. ఏరా బ్రదర్! తిరపతిలో రెండ్రోజులు ఉంటానన్నావుకదా? అప్పుడే వచ్చేశావేం.... ఇంతకూ ప్రసాదం తెచ్చావా? మాకు చిప్పు చాక్టులేవు" అంటూ నా చేతిలోని ప్రసాదం పొట్లాం లాగేసుకున్నాడు.

చేతిలో వున్న బ్యాగ్ మంచంక్రిందకు త్రోసి క్రింద కూలబడ్డాను,

"అది సరేగాని మన శర్మ ఏడీ?" అన్నాడు.

నే నిక్కడున్నాన్రోయ్.... ఇంతకూ వెంకటేశ్వరస్వామిగార్ని అడిగానని చెప్పావా .... అహ్హ హ్హ!!!

వాడు మూల కూర్చొని ఎదేదో వాగుతున్నాడు "మార్ఫిన్ ఇంజక్షనో, ఎల్లెస్ డి టాబ్లెట్లో" మింగి ఉండాలి. మంచి నిషాలో ఉన్నాడు. వాళ్ళ పరిస్థితి చూచి నిజంగా నాకు కోపంగా ఉంది.

కొన్ని నిముషాలు గడిచాయి....

"ఏరా! కోపంగా ఉందా? ఏం చేద్దాం .... దాసుగాడికేమో షాలరీ వచ్చింది .... షుక్కే షాక్కని నెల్రోజు లయిపోతుంది .... ఎదో వాడి సాలరీ దయవల్ల ...." నే తెచ్చిన ప్రసాదం తింటూ గ్లాసులో లిక్కర్ని ఖాళీ చేస్తున్నాడు రాంమోహన్.

ఇక నాకు అక్కడ ఉండడం చాలా అసహ్యంగా ఉంది. వెంటనే బయటకు వచ్చి అరుగు మీద కూర్చున్నాను.

## రచయితలకు విజ్ఞప్తి

"అనామిక"కు రచనలు పంపే రచయితలు తమ రచనలు పది. పదిహేను అరఠావు సైజు కాగితాలకు మధ్య (ఒకే వైపు వ్రాయాలి) ఉండే విధంగా పంపాలి. రచనలతో అడ్రసుగల కవరు జతపరచని దే వివరం తెలియజేయటం వీలు కాదు.

కవితలూ - గేయాలు ఇక నుండి పరిశీలింపబడవు.

ప్రస్తుత పరిస్థితులలో మా పత్రిక నుండి ఏవిధమైన పారితోషికము పంపజాలమని తెలియ పరుస్తున్నాం. (సం.)

---

ీసుకున్నట్లుగా వాడి చేతిలో కాగితాని ా చేతిలో పెట్టాడు. విప్పి చదవడ పారంభించాను.

అన్నయ్యా ...

ఉద్యోగం గ్యారంటీ లేని చదు: ాకు అనవసరం. లంచాలకు మంచా ిసే ఈ కుళ్ళిన సమాజంలో క్వాలి ిషన్ లేకపోయినా రికమండేషన్ ప్రాముఖ్యం ఇచ్చే ఈ పాడుమనుష్య ధ్య.... జీవించలేను. నువ్వు చెపే 'రేపు" మీద నాకు ఆశ లేదు. ఈ సమ ాన్ని మార్చాలి. ఈ సమాజం ప ిసి తీర్చుకోవాలి. అందుకే నక్సలైట్లుల ిరడానికి వెళ్తున్నాను. ఒక ప్రక ్క రోజూ తించే నాలుగు రోజూ స్తుంటున్న జనం, మరో ప్రక్క తిన

తిండి అరగడానికి టానిక్కులు త్రాగే ధనవంతులు. ఇలాంటి దేశంలో సమ సమాజం స్థాపించాలి అంటే ఒకటే మార్గం తుపాకిగొట్టం ద్వారా గాని, లేదా రక్తంలో తడిసిన "బాయ్‌నెట్" ద్వారా గాని మాత్రమే సాధ్యం అవుతుంది అందుకే నేను నక్సలైట్లలో చేరడానికి వెళ్తున్నాను. బ్రతికుంటే మరలా ఎప్పుడైనా కలుస్తాను.

ఇట్లు,
మీ తమ్ముడు శంకర్.

ఉత్తరం చదివి బరువుగా నిట్టూర్చాను. బాధ పడకు మూర్తి! నాలుగు రోజులు గడిస్తే వాడే తిరిగి వస్తాడు. అంటూ చేతి వాచివంక చూచాను 9-30 అయింది. "టైం చాలా అయింది ఇక కాలేజీకి వెళ్దాం పద" అన్నాను. వాడు ఓ నిముషం మాట్లాడలేదు....

తర్వాత మెల్లగా అన్నాడు "నాది ఏ షెడ్యూల్డు కులమో అయితే బాగుండేది" నేను అర్థం కానట్టు చూచాను.

అవునురా! నాది వెనుకబడిన కులం గాదు. తత్ఫలితం....ఏ స్కాలర్‌షిప్పూ రాదు....ఆ అవకాశం వున్నా ఫీజు కట్టే వాడినే. ఆఫ్ ఫీజు కన్సెషన్‌కి తాసిల్దారు సంతకం కావాల్సినపుడు "సిటీ"కి సైకిలు మీద వెళ్ళాను. కానీ అక్కడ గేట్ దగ్గరున్న జవానుకు రెండ్రూపాయలు ఇవ్వలేని కారణాన రెండు రోజులు పేవ్‌మెంటు మీద గడిపాను. మూడో రోజు సంతకము సంపాదించాను. కానీ అప్పటికే కన్సెషన్ ఫారాలు సబ్‌మిట్ చేసేడేట్ దాటి పోయింది. తత్ఫలితం ఫుల్‌ఫీజు కట్టాల్సి వచ్చింది. ఈ తడవ ఫీజు కట్టటానికి డబ్బులేదు" అన్నాడు.


నేను మెల్లగా లేచి మౌనంగా బయటకు వచ్చాను. ఈ తడవ వాడి ఫీజులు నేనే కట్టదల్చుకున్నాను. కాలేజీ వైపు బయల్దేరాను. కాలేజీకి వెళుతుంటే దార్లో రాంబాబు కనిపించాడు. ఏవో మాటలు చెప్పుకుంటూ ఇద్దరమూ నడుస్తున్నాము. నేను మెల్లగా రాంబాబును అడిగాను "ఏరా? మరి సుజాతను పెండ్లి చేసుకుంటున్నావా ?"

వాడు- సుజాత ప్రేమించుకున్నారట. సుజాతకు ఇప్పుడు మూడో నెలట. కాలేజీలో ఇదో పెద్ద ఇంటరెస్టింగ్ న్యూస్ అయి పోయింది ఎక్కడ నలుగురు స్టూడెంట్సు నిలబడ్డా వాళ్ళు ఖచ్చితంగా రాంబాబు, సుజాతల గురించే చెప్పుకుంటున్నారని ఘంటా పథంగా చెప్పవచ్చు.

వాడు మెల్లగా నవ్వాడు "ఒరేయ్! మగవాడు బాటసారి అయితే, ఆడది చలివేంద్రం లాంటిది. దాహం తీర్చడం దాని కర్తవ్యం. మన జీవితంలో చాలా చలివేంద్రాలు ఎదురవుతుంటాయి. ప్రతి దాన్ని గుర్తుంచుకోవడం చాలా కష్టం. "అంతేకాదు దాహం తీర్చిన ప్రతి దాని విషయంలో ప్రేమ గీమ అనుకోవడము శుద్ధ వెర్రితనం" అన్నాడు గుక్క త్రిప్పుకోకుండా.

నాకు చాలా ఆశ్చర్యం వేసింది. అయితే నువ్వు సుజాతను పెండ్లి చేసుకోవడం లేదా ?"

"ఒరేయ్ నాచేత మరలా. మరలా. చెప్పించకు" వాడి కంఠంలో కొద్ది చిరాకు.




ఆ క్షణంలో విపరీతమయిన అసహ్యమూ, సుజాత మీద విపరీతమయిన జాలీ నా మనస్సులో ఆవరించుకున్నాయి. ఇద్దరమూ మౌనంగా నడుస్తున్నాము మా ఇద్దరి మధ్య కాలం నిశ్శబ్దాగా జారిపోతోంది అలానిశ్శబ్దంగాగడపడము నాకు చాలా అసహనం కలిగిస్తోంది కాలేజీ ఎప్పుడొస్తుందా అనిపిస్తుంది మరో పది నిమిషాల్లో కాలేజీ రానే వచ్చింది. ఆఫీసుకి వెళ్ళి మూర్తి పేర్న ఫీజు కట్టి రిసీప్ట్ తీసుకున్నాము. యిపుడు నా మనస్సుకు ఎంతో హాయిగా, తేలిగ్గా వుంది.

• • •

మొదటి రెండు పిరియడ్లూ గడిచిపోయాయి, మూడో పిరియడింకా 10 నిముషాలుందనంగా రెండు షాకింగ్ వార్తలు తెలిసాయి. సుజాత ఎండ్రిన్ తాగి చనిపోయిందట, అంతే కాదు చనిపోతూ "ఇలా చనిపోతున్నందుకు ఎవరూ కారణం కాదనీ- తన తెలివి తక్కువ తనమే తనను ఆత్మహత్య చేసుకొనేలా ప్రోత్సహించింది" అని ఓ ఉత్తరం వ్రాసి చనిపోయిందట.

మరో షాకింగ్ వార్త మూర్తి పరిస్థితి సీరియస్‌గా ఉందట. వాడిని ఆస్పత్రిలో చేర్పాచుట అవతల లెక్చరర్ పాఠం చెప్తూనే ఉన్నాడు, అయినా అంతా అరుస్తూ గోలగా బయటకు పరుగెత్తారు. వాళ్ళతో పాటు నేనూ బయటపడ్డాను. కొంతమంది రాంబాబుని సమర్థిస్తుంటే మరి కొంతమంది విమర్శిస్తున్నా, మొత్తం మీద వాడు కాలేజీలో పత్తా లేకుండా పోయాడు.

నా ప్రక్కగా పోతున్న యిద్దరు స్టూడెంట్స్‌లో ఒకతను మరో అతనితో అంటున్నాడు "అయితే ఈ రోజు సెలవొస్తుందన్నమాట మ్యాట్నీకి చెక్కేద్దామా?" నా తల తిరిగిపోయింది. తోటి స్టూడెంటు మరణిస్తే....సానుభూతి చూపించాల్సింది పోయి.... అదో వేళా

కోశంగా, ఆ స్టూడెంట్ మరణము సెలవు రావటానికి ఓ సాధనంగా చూస్తున్నారు. నా చుట్టూ వున్న జనం మనిషి చర్మం కప్పుకొన్న మృగాల్లా కన్పించసాగారు. ఏదో తపన, ఏదో ఆవేశం నా మెదడును మొద్దుబారేలా చేశాయి.

ఇంతలో "లంచ్ బెల్" కొట్టారు. అందరూ గ్రౌండులో గుమిగూడారు. ప్యూను వచ్చి ఎవరి క్లాసులకు వాళ్ళు వెళ్ళమనీ, నోటిసు వస్తుందనీ చెప్పాడు. మరో పది నిముషాల్లో ఎవరి క్లాసుల్లో వాళ్ళు వున్నారు ఈ పూట శలవనీ. సుజాత ఆత్మశాంతి నిమిత్తం రెండు నిమిషాలు మౌనం పాటించమనీ నోటీసు వచ్చింది. మౌనంగా వించున్నాము. ఓ నిముషం గడిచింది. ఇంతలో ఓ మూల ఎవడో దగ్గాడు. మరొకడు మెల్లగా నవ్వాడు, ఇంకేముంది అందరూ పెద్దగా నవ్వేశారు. ఈలోపు రెండు నిముషాలు అయిపోయాయి.

నేను వెంటనే మూర్తిని చేర్పించిన ఆస్పత్రివైపు బయల్దేరాను. నేవెళ్ళేసరికి వాడు కళ్ళు మూసుకుని "బెడ్" మీద పడివున్నాడు.


వెళ్ళి వాడి ప్రక్కన కూర్చున్నాను. ప్రక్కనున్న నర్సు చెప్తోంది. "ఇతను అన్నం తిని 10 రోజులు దాటిపోయింది. పరిస్థితి ప్రమాదకరంగా వుంది. అసలే సహజంగా బలహీనస్తుడు కావడంలో చెప్పలేం...." ఆ వినికిడికి వాడు కళ్ళు విప్పాడు. వెంటనే నర్సు చెప్పడం ఆపేసింది.

నేను మూర్తితో అన్నాను, "ఒరేయి ఫీజు గురించి నువ్వేమీ దిగులు పెట్టుకో వద్దు. నీ ఫీజు కట్టేశాను. డాక్టరు ఫీజు గురించి కూడా దిగులు పడవద్దు" వాడి కళ్ళు తృప్తిగా మెరిశాయి. కృతజ్ఞతగా నా చెయ్యి పట్టుకున్నాడు. వాడి కళ్ళలో కారటానికి సిద్ధంగా ఉన్న కన్నీళ్ళు. వాడిని ఆ స్థితిలో చూసిన నాకు ఏడుపు ఆగడం లేదు. అయినా తమాయించుకున్నాను. తర్వాత మెల్లగా కళ్ళు మూసుకున్నాడు. నర్సు అంది "ఆయనకు పూర్తి విశ్రాంతి అవసరం.... మీరు ఏమీ అనుకోకుండా బయటకు వెళ్తారా?"

నేను వాడి ప్రక్కనుండి లేచి బయటకు నడిచాను.

* * *

సాయంత్రము 6 గంటలు కావస్తోంది. ఇసుకలో కూర్చున్న నాకు కొంచెం దూరంలో నది కన్పించుతోంది. నీటిమీద వస్తున్న గాలి చాలా చల్లగా వుంది చుట్టూ ఉన్న వాతావరణం చాలా ఆహ్లాదకరంగా వుంది. సాయంత్రం కావడంలో రకరకాల పిట్టలు గూళ్ళు చేరుకుంటూ అరుస్తున్న అరుపులు, చెవి ప్రక్కనే ఈల పాటలు పాడుకుంటూ పరుగెత్తుతున్న పిల్లగాలులూ కానీ నాకు ఇవేం పట్టలేదు. నా మస్తిష్కం ఆలోచనలతో వేడెక్కిపోతోంది... నా మనస్సులో వరసగా మూర్తి, శంకర్, రాంబాబు, సుజాత, దాసు, శర్మ అంతా గుంపుగా చేరి కలవరపెట్టేస్తున్నారు. ఏదో విరక్తి, వైరాగ్యం నాలో చోటు చేసుకొన్నాయి. నా చేతిలో వున్న రశీదు వైపు చూశాను. అది మూర్తికోసం నేను కట్టిన ఫీజు తాలూకు రశీదు. దాన్ని




చూస్తుంటే బెడ్‌మీద పడివున్న మూర్తి ముఖం గుర్తుకు వచ్చింది. ఒక రోజు తింటే 10 రోజులు పస్తుంటున్నా తను చదివే చదువుకి ఒక సార్థకత తీసుకు రావాలి. తన చదువు తన చక్కటి భవిష్యత్తుకు తప్పక తోడ్పడుతోంది అని ఆశగా జీవించే మూర్తి. చదువుమీద నమ్మకం పోయి, భవిష్యత్తుమీద ఆశ చచ్చి, ఆకలి మంటలు తట్టుకోలేక, సమాజంమీద కసి పెంచుకుని, తను చస్తాడో బ్రతుకుతాడో గ్యారంటీ లేదు అని తెలిసి కూడా నక్సలయిట్సులో చేరిన శంకర్, తిన్న తిండి అరక్క డబ్బులు ఎలా ఖర్చు పెట్టాలో తెలియక, చదవడంలో, వ్రాయడంలో, చివరికి అన్నం తింటం కూడా "బోర్" ఫీలయి, కేవలం బ్రాందీ, బీరు, గంజాయి, మార్ఫిన్, ఎల్ ఎస్. డీలతో కడుపు నింపుకుంటున్న శర్మ. ఆడదాన్ని కేవలం ఒక చలివేంద్రంలా అదీ, దాహం తీర్చడం దాని కర్తవ్యంలా భావిస్తూ, వాళ్ళ జీవితాల్లో ఆటలాడుకునే రాంబాబు....

ఇంత చదువు చదివీ, ఇంత విజ్ఞానం, లోకజ్ఞానం నేర్చుకుని, మోసపోతున్న ఆడపిల్లల గాథలు వింటూ, అలాంటి వాళ్ళను చూస్తున్నా మోసపోయిన సుజాత. వచ్చిన స్కాలర్‌షిప్‌నే సేలరీగా భావించుకొని దానితో పార్టీలు తప్పకుండా ఇచ్చే దాసు, ఇంట్లో ఫుల్ ఫీజుకు డబ్బులు తీసుకొని, ఆఫ్ ఫీజు కట్టి మిగిలిన డబ్బుతో ఇలా పార్టీలు చేసే లక్ష్మీనారాయణ. తోటి విద్యార్థి మరణం ఓ జోకుగా... అతని మరణం తమకు సెలవు తెచ్చే ఓ సాధనంలా అతని ఆత్మశాంతి నిమిత్తం ఓ రెండు నిమిషాలు మౌనంగా నిలబడటం బోర్‌గా ఫీల్ అయ్యే ఒక విద్యార్థి.... వీళ్ళంతా నా మనస్సులో గిర్రున తిరిగారు. ఈ దేశంలో మూర్తి, శర్మ, శంకర్, రాంబాబు, సుజాతలాంటి వాళ్ళు అనేక వేల మంది, లక్షలమంది. ఈ లక్షమందికి సవాలక్ష అగమ్యగమ్యాలు-ఈ అగమ్యగమ్యాలే ఆదర్శాలు. అయినా కాలచక్రం ఆగటం లేదుగా....!